జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 15 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 6

# గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



*భద్రాద్రి కొత్తగూడెం (కలెక్టరేట్), డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):*

టీజీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు,టిజిపీఎస్సీ నిబంధనల మేరకు ఆదివారం 15 మరియు సోమవారం 16 తేదీలలో జిల్లాలో టిజిపిఎస్సి గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేసినట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు,జిల్లాలో మొత్తం 13465 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షకు హాజరు కానున్నారని ఇందుకు కొత్తగూడెం పట్టణంలో మొత్తం 38 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అభ్యర్థులందరూ పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలన్నారు,అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



# తల్లుల కళ్లు... చెమ్మగిల్లిన వేళ..

2లో..

- తండ్రి బాధ్యతకు భరోసా కలిగే..
- వన్ స్టేట్ వన్ మెనూతో గిరిజన జిల్లాలో ఆనందోత్సవాలు
- విద్యార్థులు, తల్లితండ్రులకు కలిపి సహపంక్తి భోజనాలు
- వసతి గృహాల్లో నెలకొన్న పండుగ వాతావరణం

వసతి గృహాల్లో తమ పిల్లలకు లభిస్తున్న నాణ్యమైన భోజనాలను చూసి తల్లుల కళ్లు చెమ్మగిల్లాయి. పేదరికంతో నిత్యం కొట్టుమిట్టాడుతున్న కుటుంబాల తండ్రులకు తమ పిల్లలకు రోజువారి లభిస్తున్న విందు భోజనాలు లాంటి వంటకాలతో.. పెంపుదల బాధ్యత విషయంలో తండ్రులకు భరోసా కలిగింది. వన్ స్టేట్ వన్ మెనూతో వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఛార్జీలతో సంబురపడ్డ ఆయా కుటుంబాల అంతర్గత ఆనందోత్సవాల పలుకులు ఇవి.

◆ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి

## ఈ వ్యవసాయ కళాశాల
# నా కలల పంట

- ఈ వ్యవసాయ కళాశాల దేశవ్యాప్తంగా ప్రసిద్ధి పొందింది
- ఆధునిక మౌలిక వసతుల కల్పనకు పూర్తి బాధ్యత నాదే
- రైతాంగాన్ని వ్యవసాయ పరంగా మరింత ప్రోత్సహించాలనే ఈ కళాశాల ఇక్కడ ఏర్పాటు చేశాం.. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- నాటి మంత్రి తుమ్మల సంకల్పమే నేడు గొప్ప శాస్త్రవేత్తలను ఈ కళాశాల అందించింది... ఎమ్మెల్యే జారే ఆదినారాయణ
- నిజమైన రాజు అంటే రైతే.. కలెక్టర్ జితేష్ వి పాటిల్




2లో...

# నూతన భోజన మెనూ పట్టిక ప్రారంభించిన ఎమ్మెల్యే



2లో...

## ప్రయోగాత్మకంగా...
# మట్టి ఇటుకల తయారీ

మట్టి ఇటుకతో నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ ఈ పాటిల్



2లో...

## నూతన భోజన మెనూ పట్టిక ప్రారంభించిన ఎమ్మెల్యే



**భద్రాచలం, డిసెంబర్ 14, ప్రజాజ్యోతి:**

తెలంగాణ ప్రభుత్వం వసతిగృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజన సదుపాయం అందించాలనే సంకల్పంతో చేపట్టిన వసతిగృహాల విద్యార్థుల నూతన భోజన మెనూ పట్టికను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పట్టణంలోని ఎస్సీ బాలికల వసతిగృహంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రమం తప్పకుండా ఈ మెనూను అందించాలని, వారి ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో భోజన మెనూతో పాటు కాస్మోటిక్స్ విభాగాలను ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో సంక్షేమ స్కూల్స్, హాస్టల్స్ మరింత బలోపేతమవుతాయన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో విద్యాపరంగా పిల్లల అభివృద్ధికి టీచర్లు, లెక్చరర్లు పాటుపడాలని, ఉన్నత విద్యాప్రమాణాలు పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ రమాదేవి, సీఈవో ప్రిన్సిపాల్ సుమలత, గురుకులాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ తెల్లం నరేష్, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రయోగాత్మకంగా మట్టి ఇటుకల తయారీ





**ములకలపల్లి, డిసెంబర్ 14, ప్రజాజ్యోతి:**

జిల్లాలో మట్టి ఇటుకల తయారీ ప్రయోగాత్మకంగా చేపట్టి అందులో భాగంగా ములకలపల్లిలో మోడల్గా ప్రహరీ గోడ నిర్మించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శనివారం ములకలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మట్టి ఇటుకలతో నిర్మిస్తున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా ఇటుకలను కంప్రెసర్ మిషన్తో స్వయంగా తయారు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో గ్రామాల్లో దొరికే మట్టి పంట చేలలో దొరికే రాళ్లతో మన అవసరాలు కావలసిన పరిమాణంలో ఈ ఇటుకలను తయారు చేసుకోవచ్చన్నారు ఈ ఇటుకల తయారీలో ఏడు శాతం మట్టి రెండు శాతం సున్నం ఒక శాతం సిమెంట్ కలుగు తయారుచేసుకొని, తర్వాత నిర్మాణాలకు ఉపయోగించుకోవచ్చు అన్నారు. గ్రామాలలో ఆసక్తి కలవారు చిన్న తరహా ఇటుకల పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని వారితో పాటు మరి కొంత మందికి ఉపాధి కూడా కల్పించవచ్చన్నారు ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# తల్లుల కళ్లు చెమ్మగిల్లిన వేళ..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి / డిసెంబర్ 14 ( ప్రజాజ్యోతి ):**

నేటి యువతే రేపటి పౌరులుగా అభివర్ణించిన మన దేశంలో వారి భద్రత , బాధ్యత పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న బలమైన నిర్ణయానికి ఆయా వర్గాల నుండి హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. గత 8 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఒకే మెనూ ఛార్జీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి భారీగా 40 శాతం పెంచడం విద్యార్థుల వికాసానికి అద్దంపడుతుంది. ఇందులో భాగంగా పెరిగిన మెనూ ఛార్జీలు పలువురికి తెలిసేలా శనివారం నాడు జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ భవనాలలో విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు కలిసి ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనాలు అందరి కళ్లలో ఆనందోత్సవాలను నింపాయి.

### విద్యార్థుల పట్ల దూర దృష్టితో ఆలోచించి..

గిరిజన విద్యార్థుల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందనేది ప్రభుత్వం నిజం చేసింది. గిరిజనుల విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందించేందుకు ఒక అడుగు ముందుకు వేసింది. వెరసి జిల్లాలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల కోసం మెనూ పెంచి వాళ్ల సంపూర్ణ ఆరోగ్యం కోసం శ్రీకారం చుట్టింది. గత ప్రభుత్వంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో అమలు అయ్యే చాలి చాలని మెనూతో అనేక అవస్థలను ఎదుర్కొన్న విద్యార్థుల కోసం ఈ ఏడాది దూర దృష్టితో ప్రభుత్వం పాత మెనూతో పాటు రేట్లను పెంచి కొత్త మెనూను ప్రవేశ పెట్టింది. ప్రవేశ పెట్టిన మెనూను డిసెంబర్ 1 నుంచి జిల్లా వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో అమలు అయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారి చేసింది. శనివారం నాడు విద్యార్థులు, తల్లితండ్రులతో కలిపి సంతృప్త భోజనాలతో ఏర్పుట చేసింది. గతంతో పోల్చుకుంటే 3 నుండి 7వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి నెలకు రూ. 950 ఖర్చు పెట్టింది. ఈ ఏడాది ఒక్కొ విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1330 ఖర్చు పెడుతుంది. 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు గతంలో రూ. 1100 ఉండగా ఈ ఏడాది ఒక్క విద్యార్థికి 1540 రూపాయలను కేటాయించింది. అంతటితో ఆగకుండా కళాశాల విద్యార్థులకు సైతం ఈ మెనూ ఛార్జీలను పెంచారు. పాత మెనూ ప్రకారం ఒక్క విద్యార్థికి రూ. 1500 ఉండగా ప్రస్తుతం పెంచిన మెనూ ప్రకారం రూ. 2100 గా ఉంది. పెంచిన మెనూ ప్రకారం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో తప్పనిసరిగా పాటించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ మెనూను నిత్యం వసతీగృహాల్లో అమలు అయ్యే విధంగా ఆయా శాఖల ఉన్నత అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. ఈ పెరిగిన కొత్త మెనూ ప్రకారం ఎవరైతే నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే సంభందిత వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను హెచ్చరించింది.

### అబ్బుర పరిచే మెనూ...

కొత్త మెనూ ప్రకారం వసతి గృహాల్లో నెలకు 6 సార్లు మాంసాహార భోజనం ఏర్పాటు చేసింది. ఇందులో రెండు సార్లు మటన్, నాలుగు సార్లు చికెన్ తో ఏర్పాటు చేయవలసిందిగా సూచించింది. దీనితో పాటు ఒక వారం వ్యవధిలో 7 అరటికాయలు, 5 గుడ్లు , మధ్యాహ్న భోజనంతో విద్యర్థులకు అందించనుంది. ఒక నెల వ్యవధిలో ఉన్న నాలుగు వారాలకు గాను ఉదయం అల్పాహారం, చపాతి, పూరి, బొండా, ఇడ్లి లాంటి వంటకాలు క్రమం తప్పకుండా ఏర్పాటు చేయవలసిందేనని సూచించింది. విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని వడ్డించేందుకు ప్రభుత్వం ప్రత్యేక విద్యా కమిటీ ద్వారా రూపు దిద్దుకున్న కొత్త మెనూను అమలు చేసేందుకు ఒక వైపు శ్రీకారం చుడుతూనే మరో వైపు మాంసాహారం భోజనంతో పాటు పోషక విలువలతో కూడిన మెనూను అందించేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. గతంలో విద్యార్థికి ఉదయం పూటనే అల్పాహార విందుగా పోషక విలువలతో కూడిన పండ్లు , గుడ్డు, పాలు సరఫరా చేసింది. ఈ ఏడాది పెంచిన మెనూతో పాటు రాగి మాల్ట్ తో పాటు బూస్ట్ పాలు, ఇడ్లి, బొండాలతో పాటు అటుకులతో కూడిన ఉప్మాతో పాటు స్వీట్ రూపాన పల్లి చెక్కను విద్యార్థులకు అందించనుంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల తీసుకున్న ఈ నిర్ణయానికి పలువురు హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. పెరిగిన ఛార్జీలతో విద్యార్థుల మెనూలో వికాసం వెల్లివిరుస్తుంది.

# ఈ వ్యవసాయ కళాశాల నా కలల పంట







**అశ్వారావుపేట, డిసెంబర్ 14, ప్రజాజ్యోతి:**

అశ్వారావుపేటలో ఏర్పాటు చేసిన ఈ వ్యవసాయ కళాశాల తన కలల పంట అని 35 సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ కళాశాల ప్రస్థానంలో ఎంతో మంది ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని అందుకు తన ఎంతో ఆనందిస్తున్నానని, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు ఆలోచనలతో ఈ కళాశాలకు అంకురార్పణ జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం అశ్వారావుపేట లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ కళాశాల డైమండ్ జూబ్లీ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల వ్యవసాయ కళాశాలలో సాగు చేస్తున్న మియాజాకీ మామిడి సాగును ఇతర పంటల సాగును పరిశీలించారు. అక్కడ సాగులో చేపడుతున్న వినూత్న ప్రయోగాల గురించి వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ హేమంత్ మంత్రి తుమ్మలకు వివరించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈ వ్యవసాయ కళాశాలలో విద్యార్థులకు బోధన మాత్రమే కాకుండా రైతులకు ఉపయోగపడేలా ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలన్నారు ఈ ప్రాంతంతో పాటు ఇక్కడ రైతాంగాన్ని వ్యవసాయపరంగా ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే ఆనాడు వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు కృషి చేశానన్నారు. ఇక్కడ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు రైతులకు అవగాహన కల్పిస్తూ ఆర్థికంగా నిలబడేందుకు అండగా నిలవాలని సూచించారు. వ్యవసాయ కళాశాల అభివృద్ధికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంటలకు వ్యాల్యూటెడ్ రావాలంటే ప్రాసెసింగ్ ప్లాంట్లను ఎక్కువ సంఖ్యలో నెలకొల్పాల్సిన అవసరం ఉందని ఇందుకోసం పామ్ ఆయిల్ మొత్తం నుంచి బై ప్రొడక్ట్స్ పరిశోధనలు విస్తృతంగా జరపాలన్నారు. రానున్న కాలంలో కలెక్టర్, ఎస్పీల కంటే పామాయిల్ రైతులు ఎక్కువ ఆదాయాన్ని రాబట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వరి పంటలో నెంబర్వన్ గా ఉందని వరి రైతులను మరింతగా ప్రోత్సహిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోనస్ను సైతం అందిస్తుందన్నారు ఈ కళాశాలలో ఆధునిక మౌలిక వసతులు కల్పనకు పూర్తి బాధ్యత తనదేనని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు.

### నాటి మంత్రి తుమ్మల సంకల్పమే... ఎమ్మెల్యే జారే

తొలిసారి మంత్రిగా నాడు ఈ వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు తుమ్మల సంకల్పించడమే నేడు గొప్ప గొప్ప శాస్త్రవేత్తలను ఈకాశ కళాశాల అందించడానికి అంకురార్పణ జరిగిందన్నారు. 1989 లో గొప్ప సంకల్పంతో ఈ వ్యవసాయ కళాశాలను మంత్రి తుమ్మల ప్రారంభించారన్నారు. విద్యార్థులు శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని నూతన పద్ధతుల ద్వారా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో వ్యవసాయ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అలానే ములకలపల్లి మండలంలో ఆయిల్ ఫ్యాక్టరీ స్థాపనకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేయాలని ఎమ్మెల్యే జారే కోరారు. ఈ సందర్భంగా చెట్టు యొక్క విలువను తెలుపుతూ ఎమ్మెల్యే పాడిన పాట విద్యార్థుల్లో ఉత్సాహం నింపడంతో పాటు ఆలోచన రేకెత్తించింది.

### నిజమైన రాజు అంటే రైతే... కలెక్టర్ జితేష్ పాటిల్

వ్యవసాయ సామ్రాజ్యంలో మకుటం లేని మహారాజు రైతేనని, వరి పంట అగ్రస్థానం అని మేము కొత్తగా ఇప్పుడు మునగా సామ్రాజ్యాన్ని నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రస్తుత వ్యవసాయంలో సాగు విస్తీర్ణం తగ్గేందుకు మనమే కారణం అవుతున్నామని కృత్రిమంగా ఉపయోగించే ఎరువులు పురుగుమందులు వల్ల భూసారం తగ్గడంతో పాటు ప్రజల ఆరోగ్యానికి హాని కలుగుతుందన్నారు. వ్యవసాయ కళాశాలలో విద్యార్థులు సేంద్రియ వీరులపై దృష్టి పెట్టి వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని తద్వారా భూసారం పెరగడంతో పాటు రైతుకు అధిక ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాహుల్ వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి గోపి ,హార్టికల్చర్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజి రెడ్డి, పాల్వంచ డిఎస్పి సతీష్ బాబు వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం





**ఇల్లందు, డిసెంబర్ 14, ప్రజాజ్యోతి:**

ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు విశ్వాసం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటివెంకటేశ్వరరావుఅన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం చదువుకునే విద్యార్థులకు మంచి ఇంటి భోజనం అందించేందుకు నూతన మెనూను నేడురాష్ట్రముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి ప్రారంభించిన నేపథ్యంలో ఇల్లందు పరిధిలో ఉన్న హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూళ్లలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సూచనల మేరకు మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత 7 సంవత్సరాలుగా కొనసాగుతున్న మెనూ చార్జీలను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చులకు అనుగుణంగా 40 శాతం పెంచిందని తెలిపారు. మెనూ చార్జీలతో పాటు కాస్మటిక్ ఛార్జీలు కూడా పెంచిందన్నారు. విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదువుకోవాలని కోరారు. అనంతరంనూతనమెనూతో పెట్టిన భోజనాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్, జిసిసి మేనేజర్ నరసింహారావు, జిసిసి అకౌంటెంట్ భూషయ్య, హాస్టల్ ల వార్డెన్లు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాలను సందర్శించిన మంత్రి తుమ్మల







**దమ్మపేట, డిసెంబర్ 14(ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి, ఉమ్మడి జిల్లా అభివృద్ధి ప్రధాత తుమ్మల నాగేశ్వరరావు శనివారం మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో గల ఏకలవ్య పాఠశాలను సందర్శించారు. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలసి పాఠశాల విద్యార్థులతో అల్పాహారం చేసి, విద్యార్థులకు అందిస్తున్న వసతులపై ఆరాతీశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థులకు భోజన, సౌందర్యలేపనాల చార్జీలను పెంచిన నేపథ్యంలో ఈ పథకానికి మంత్రి జిల్లాలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి.రాహుల్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వాసం రాణీ శ్రీనివాస్, మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం

**ఇల్లందు, డిసెంబర్ 14, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జె కె ఓసిలో శనివారం మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జియం వీసం కృష్ణయ్య మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలోని ఉద్యోగులందరికీ సింగరేణి సంస్థ యొక్క ఉత్పత్తి, ఉత్పాదకత, సింగరేణిలో వాడుకలో ఉన్న మిషనరీ పనితీరు, ఉత్పత్తి వ్యయం, ఇల్లందు ఏరియాలోని కెఓసి భవిష్యత్తు, ప్రణాళికలు, కార్మికులకు సంస్థ అందించిన సంక్షేమ కార్యక్రమాలు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి కార్యచరణ ప్రణాళిక రూపొందించడం పై మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. యంత్రాల పని గంటలు పెంచాలని, సంస్థపై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి అందించాలని కోరారు. ఎలాంటి ప్రమాదాలు లేకుండా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. అలాగే ఎల్ఇడి స్క్రీన్ ద్వారా కంపెనీ స్థితిగతులను అధికారులు, ఉద్యోగులకు తెలియజేశారు. అనంతరం ఉద్యోగుల నుండి సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, విజియం (ఐడి) యం. గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ నరసింహా రాజు, డిజియం (పర్సనల్) జీవీ. మోహన్ రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివ శంకర్, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు, మేనేజర్ సౌరబ్ సుమన్, గుర్తింపు సంఘ పిట్ సెక్రటరీ కె. వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్యసంఘ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్.డి. మహబూబ్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 29 రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలి

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 14(ప్రజాజ్యోతి)**

జీవో 29 ను రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలని ఉద్యోగ నియమకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 29వ ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 100 ఉద్యోగాలు ఉంటే 50 ఉద్యోగాలు ఫస్ట్ మెరిట్ లిస్ట్ ద్వారా తీయడం జరుగుతుందని మిగతా 50లో ఎస్సీలకు 16 శాతం ఎస్టీలకు 11% బీసీలకు 25% పద్ధతుల్లో ఉద్యోగ నియమకాలు నియమించవారని పేర్కొన్నారు. ప్రస్తుతం జీవో నెంబర్ 29ను తేవడం ద్వారా మొదటి యాభై లో పదిమంది ఎస్సీలకు ఉద్యోగాలు వచ్చాయి అనుకుంటే, ఆ పది ఉద్యోగాలు వదిలి మిగతా ఆరు ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. మెరిట్ ద్వారా ఉద్యోగం వస్తే ఓపెన్ కాంపిటీషన్లో వదిలేయాలన్నారు. కానీ పదిమంది లెక్కకు తీసుకోవడం వల్ల ఆరుగురు ఎస్సీలను తీసుకొని 16% కోట అయిపోయిందని అంటున్నారని తెలియజేశారు. దీనివలన మరో పదిమంది దళిత విద్యార్థులకు నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఉద్యోగ నియామకాల్లో అన్యాయం జరుగుతుంది కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునర సమీక్షించి రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో హుస్సేన్, శ్యామ్, బర్ల రామకృష్ణ, శాంతి రాజ్, జస్వంత్, వెంకట్, హరి తదితరులు పాల్గొన్నారు.



# రాజి మార్గమే రాజమార్గం



**ఇల్లందు, డిసెంబర్ 14, ప్రజాజ్యోతి:**

రాజి మార్గమే రాజమార్గమని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవర పల్లి కీర్తి చంద్రిక రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఇల్లందు మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి మాట్లాడుతూ లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులు రాజీపడదగిన, మనోవర్తి, గృహింస, చెక్ బౌన్స్, ప్రామిసరీ నోటు కేసులు ఇట్టి కేసులలో ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజి కుదుర్చుకున్నట్లైతే ఇరువర్గాలు గెలిచినట్లే అవుతుందన్నారు. తద్వారా ఎంతో విలువైన కాలం, డబ్బును ఆదా చేసుకోవచ్చని తెలిపారు. ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పైకోర్టుకు వెళ్లి అప్పీల్ అవకాశం ఉండదని, కక్షిదారులు గ్రామ స్థాయిలో పెద్దమనుషుల సమక్షంలో రాజి చేసుకున్న కేసులలో వారు చేసే అగ్రిమెంట్లకు చట్టబద్ధత ఉండదని పేర్కొన్నారు. కోర్టుకు వచ్చి లోక్ అదాలత్ ద్వారా రాజీ పడితేనే చట్టబద్ధత ఉంటుందన్నారు. కక్షిదారులు పంతాలకు పోకుండా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాది పి. బాలకృష్ణ, జూనియర్ న్యాయవాదులు, పోలీస్, కోర్టు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన పైసలు పుస్తకాల అందజేత




**ఇల్లందు, డిసెంబర్ 14, ప్రజాజ్యోతి:**

టిబిజికెఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ, సాహితీ వేత్త ఎస్. రంగనాథ్ రాసిన ప్రాణం తీసిన పైసలు కథల సంపుటిని శనివారం హైదరాబాద్ లో మాజీ సాంస్కృతిక శాఖ సలహాదారులు, దేవాదాయ శాఖ కార్యదర్శి, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ మాజీ ఐఏఎస్ అధికారి కె.వి. రామాణాచార్యులు, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం లను కలిసి అందజేశారు. పుస్తకాన్ని పరిశీలించిన వారు అభినందిస్తూ మంచి ప్రయత్నం చేసి సాహిత్యాభివృద్ధికి చేస్తున్న కృషిని వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో వెల్ బేబీ షో పోటీలు

**ఇల్లందు, డిసెంబర్ 14, ప్రజాజ్యోతి:**



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వివిధ గనులు, డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగుల చిన్నారులకు ఈ నెల 17న వైసిఓఏ క్లబ్ లో వెల్ బేబీ షో పోటీలు నిర్వహించనున్నట్లు ఏరియా జియం వీసం కృష్ణయ్య తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగుల పిల్లలు ఒక సంవత్సరంలోపు నుండి 5 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలన్నారు. పోటీలో పాల్గొనే పిల్లలతో పాటు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, ఇమ్యునైజేషన్ వివరాలు ఉద్యోగికి సంబంధించిన ఐడెంటి కార్డు వెంట తీసుకొని రావాలని సూచించారు. ఈ అవకాశాన్ని ఇల్లందు ఏరియా సింగరేణి ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సహపంక్తి భోజనంలో ప్రధానోపాధ్యాయులు జాను నాయక్



*దమ్మపేట,డిసెంబర్ 14(ప్రజాజ్యోతి );*

తెలంగాణరాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టినగురుకులవిద్యార్థుల నూతన భోజన మెనును శనివారం దమ్మపేట లోని గిరిజన గురుకుల పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా కళాశాల ప్రధానోపాధ్యాయులు జాను నాయక్ గురుకులంలోని విద్యార్థుల తల్లి,దండ్రుల తో కలసి సహపంక్తి భోజనం లో పాల్గొన్నారు.గురుకుల విద్యార్థులను తమ సొంత బిడ్డల వలె చూస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లకు విద్యార్థుల తల్లి,దండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది తధితరులు పాల్గొన్నారు.

## పులి గాండ్రేంపు. అదిగో పులి ఇదిగో పులి అంటున్న ప్రజలు

### భయాందోళనలో గ్రామాలు. జాడలు లేవంటున్న ఫారెస్ట్ అధికారులు

*గుండాల. ప్రజా జ్యోతి 14.*

పులి గాండ్రింపు విన్నానంటూ గుండాల మండలం దొంగతోగు ప్రజలు అంటుండగా మండలంలో జాడలు లేవని ఫారెస్ట్ అధికారులు అంటున్నారు తాజాగా శుక్రవారం సాయంత్రం దొంగతోవు గ్రామానికి చెందిన రైతులు పొలంలో పనులు చేస్తుండగా అడవి నుండి పెద్ద పులి గాండ్రింపు అరుపులు విన్నానంటూ గ్రామంలోకి పరుగులు తీశానని అంటున్నారు కాగా గత మూడు నాలుగు రోజులుగా సరిహద్దు మండలాల్లో ములుగు ఎటునాగారం కరకగూడెం మన ఊరు ఇల్లెందు అడవుల్లో పులి సంచరిస్తున్నట్లు వార్తలు వెలువలనుతో పాటు అక్కడక్కడ ఫారెస్ట్ అధికారులు అడుగుజాడలు వెతుకుతూ తిరుగుతూ ఉండటంతో పులి అదిగో ఇదిగో మంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు గోదావరి పరివాహక ప్రాంతమైన అడవుల్లో పులి కథ కొంత కాలంగా సంచరిస్తూ ఉందని అందులో భాగంగానే ములుగు అడవుల్లోకి ప్రవేశి ప్రవేశించిందని ఫారెస్ట్ అధికారులు చెబుతుండగా తాజాగా గుండాల అడవుల్లో ఉందని ప్రజలు ఉంటున్నారు ఫారెస్ట్ అధికారులు మాత్రం పులి అడుగుజాడలు ఎక్కడ లేవని ఆయన జాగ్రత్తగా ఉండాలని చెప్తుతూ అధికారులు తిరుగుతున్నారు ఏదేమైనాప్పటికీ పులి సంచారం ఉందా లేదా అనేది తెలియక ప్రజలు ఆందోళన చెందుతూ భయపడుతున్నారు గుండాల మండలం పూర్తి ఏజెన్సీ మండలం కావడంతో పాటు అడవులు బుట్టలు వాగులు అధికంగా ఉండడంతో గ్రామాల ప్రజలు వ్యవసాయం నిమిత్తం అడవి దగ్గర్లోకి వెళ్లి రావాల్సి వస్తుంది వ్యవసాయ సీజన్ కావడంతో వ్యవసాయం కోసం వెళ్లాలా లేదా అని భయాందోళన చెందుతున్నారు.

## యువకుడు బలన్మరణం

### కుటుంబ సభ్యుల ఆదరణ లేకనే?

*జూలూరుపాడు, డిసెంబర్ 14(ప్రజా జ్యోతి )*



జూలూరుపాడుమండలం రామచంద్ర పురం గ్రామానికి చెందిన ఈసం గోవర్ధన్ (18 )సంవత్సరాలు డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు అయితే గత కొంతకాలంగా తన తండ్రి ఈసం రాము మద్యానికి బానిసయ్యి తన ఆలన పాలన బాగోగులు చదువు గురించి పట్టించుకోవడంలేదని కోపంతో గత కొంత కాలం క్రితం తన అమ్మమ్మ ఇల్లు అయిన పడమట నర్సాపురం గ్రామానికి వెళ్లి వారి వద్దనే ఉంటున్నాడు ఈ క్రమంలోనే తన బాగోగుల గురించి ఎవరు పట్టించుకోవడంలేదని తీవ్ర మనోవేదనకు గురై జీవితంపై విరక్తి కలిగి నిన్న సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ హుక్కుకు చీరతో ఉరి వేసుకుని మరణించినాడని మృతుడి తల్లి ఈసం వెంకటలక్ష్మి ఫిర్యాదు ఇవ్వగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ జూలూరుపాడు పోలీస్ స్టేషన్ కోటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆదివాసీ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా.. మంత్రి తుమ్మల

*దమ్మపేట,డిసెంబర్ 14(ప్రజాజ్యోతి );*



మండల పరిధిలోని ఆదివాసీ గ్రామమైన పూసుకుంట లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,చేనేత మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ లతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖల అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదివాసీ గ్రామాన్ని ప్రత్యేక ప్రణాళికలతో అన్ని రంగాలలో అభివృద్ధి చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి అందించాల్సిన మౌలిక వసతులతో పాటు, వారు ఆర్థికంగా బలపడటానికి ఆధునిక వ్యవసాయం చేసే విధంగా ప్రభుత్వం తరపున ప్రోత్సహం అందజేస్తామని హామి ఇచ్చారు. గ్రామ నివాసితులకు పామ్ ఆయిల్ మొక్కలు అందించి వ్యవసాయానికి నీటి వసతి కోసం ఐటీడీఏ ద్వారా ఉచితంగా బోర్లు, మోటార్లు, సౌరవిద్యుత్ ద్వారా విద్యుత్ సౌకర్యం అందిస్తామని మంత్రి తెలియజేశారు . బీటీ రోడ్డు నిర్మాణం కోసం అటవీశాఖ అనుమతులు తీసుకుని త్వరలోనే గ్రామానికి రహదారి సౌకర్యం కల్పిస్తామని తుమ్మల అన్నారు . ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు

## కష్టపడి చదవండి ఉన్నత శిఖరాలను చేరండి.. తాసిల్దార్

*గుండాల. ప్రజా జ్యోతి. 14.*






కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను సాధించాలని గుండాల తాసిల్దార్ ఇమ్మానియేల్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు ప్రభుత్వం విద్యార్థులకు గతంలో ఇస్తున్న మెనూకు అదనంగా 40 శాతాన్ని పెంచుతూ ఇచ్చిన మేనుని ప్రారంభిస్తూ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే తల్లిదండ్రులు సంతోషిస్తారని ఆయన అన్నారు ప్రభుత్వం ఉచితంగా సౌకర్యాలు కల్పిస్తూ ఉందని విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని అప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు గత మెనుకు అదనంగా 40 శాతం పెంచుతూ నవంబర్ నుండే విద్యార్థులకు ఇస్తున్నప్పటికీ ప్రభుత్వం లాంఛనంగా ఈరోజు విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు మెనూ చార్జీలు తెలియజేయడానికి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు తల్లిదండ్రులు కూడా విద్యార్థులను హాస్టల్లో ఉండేలా చూడాలని ఎలాంటి చెడు వైపు వెళ్లకుండా తల్లిదండ్రులే చూడాలని గుండాల ఎస్సై రాజమౌళి అన్నారు విద్యార్థులు హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నారా లేదా అనే విషయాన్ని వారానికి ఒకసారి పరిశీలిం చారాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సత్యనారాయణ ఉపాధ్యాయులు లెక్చరర్స్ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## మానవసేవే మాధవసేవ -కొత్వాల

*పాల్వంచ(రూరల్ ),డిసెంబర్14 (ప్రజా జ్యోతి ):*



మానవసేవే మాధవసేవ అనీ,పేద ప్రజలకు,జీవన భారం పొందుతున్నవారికి సహాయం అందించడంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,శనివారం పాల్వంచ మండలం పరిధిలోని సారేకల్లు గ్రామంలో ఆదివాసీ గిరిజన ప్రాంతాలలో జనహిత ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బేరా లక్ష్మి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు,సుమారు 30 కుటుంబాలకు బ్లాంకెట్లు, స్వీటర్లను కొత్వాల చేతుల మీదగా పంపిణి చేశారు,ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పేదలకు సేవ చేస్తే దేవుడి కరుణ కలుగుతుందన్నారు,స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శ్రీలక్ష్మి గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొత్వాల తెలిపారు,ఈ కార్యక్రమంలో జనహిత ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ బేరా లక్ష్మి, సభ్యులు రెడ్డిపల్లి స్వప్న,అన్నవరపు నాగ శిరోమణి,వనపర్తి సతీష్, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న,మాజీ ఎంపీటీసీ ఉండ్రాతి రవి,కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు,యాకిరెడ్డి, బీసీ సంఘం రాష్ట్ర నాయకులూ కొదుమూరి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## వన్ స్టేట్ వన్ మెను ప్రారంభించిన ఎండిఓ కరుణాకర్ రెడ్డి






*జూలూరుపాడు,డిసెంబర్ 14(ప్రజా జ్యోతి )*

ఇటీవల ప్రభుత్వం డైట్ చార్జీలు 40 శాతం కాస్మెటిక్ చార్జీలు 80% పెంచడంతో విద్యార్థుల మెనూ రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధంగా ఉండేటట్లు వన్ స్టేట్ వన్ మెనూ గా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. శనివారం మండల పరిధిలోని ఎస్సి హాస్టల్ ఆశ్రమ పాఠశాల బాలికల హాస్టల్ పోస్టుమెట్రిక్ హాస్టల్ ను ఎండిఓ కరుణాకర్ రెడ్డి సందర్శించి నూతన మెనుపై విద్యార్థులకు చార్ట్ ద్వారా వివరించారు పోషకాహారం విద్యార్థులకు అందుతుందని మటన్ చికెన్ ఎగ్ తో పాటు వెజిటేరియన్ స్నాక్స్ ను కూడా అందించవచ్చని తద్వారా విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి మంచిగా చదువుకోడానికి అవకాశం ఉంటుందని అన్నారు డైట్ చార్జీలు ఒకే రకంగా ఉన్నప్పటికీ పెరుగుతున్న దానాలకు అనుగుణంగా డైట్ చార్జీలను పెంచడం వల్ల ఈరోజు విద్యార్థులకు తగిన బలవర్ధకమైన ఆహారం లభిస్తుందని అన్నారు ఈ సందర్భంగా ఆయన వడ్డించటానికి సిద్ధంగా ఉన్న ఆహారపదార్థాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. ఎంపీఓ తులసీరామ్ హాస్టల్ ఇంచార్జ్ శశికళ కార్యదర్శులు కృష్ణ హాస్టల్ హెడ్మాస్టర్ సుభద్ర పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ రైతులకు అవసరమైన పరిశోధనలు చేయాలి...

### హార్టికల్చర్ వైస్ ఛాన్సలర్ రాజిరెడ్డి

### ఉద్యాన పరిశోధన స్థానంలో పరిశోధనలను పరిశీలించిన హార్టికల్చర్ వైస్ ఛాన్సలర్ రాజిరెడ్డి



**అశ్వారావు పేట, డిసెంబర్ 14, ప్రజాజ్యోతి:**

రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఆయిల్ ఫామ్ పంటలలో రైతులకు అవసరమైన పరిశోధనలు చేయాలని హార్టీకల్చర్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజారెడ్డి అన్నారు. శనివారం అశ్వారావుపేటలోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీ పరిధిలో ఉన్న ఉద్యాన పరిశోధన స్థానన్ని డాక్టర్ రాజారెడ్డి సందర్శించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా పలు పరిశోధనలు పరిశీలించిన ఆయన తగు సూచనలు చేశారు అదేవిధంగా దమ్మపేట మండలం అల్లిపల్లి గ్రామంలో స్థానిక రైతులైన ఆలపాటి రామచంద్ర ప్రసాద్ ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించి సాగు తీరుతెన్నూలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ రాజారెడ్డిని ఉద్యానవన సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పరిశోధన సంచాలకులు డా. బి. లక్ష్మీనారాయణ, ప్రధాన శాస్త్రవేత్త డా. ఏ. కిరణ్ కుమార్ స్థానిక హెడ్ డా. విజయకృష్ణ, సిబ్బంది మౌనిక, ఎండి హుస్సేన్, కట్టా సుబ్బారావు, అజయ్, రామకృష్ణ పాల్గొన్నారు.

# ఈ ప్రాంత రైతాంగం మంత్రి తుమ్మలకు ఎప్పుడు రుణపడి ఉంటుంది..

### బండి భాస్కర్.. రైతు సంఘం నాయకులు

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలను సత్కరించిన రైతు సంఘం నాయకులు



**అశ్వారావు పేట, డిసెంబర్ 14, ప్రజాజ్యోతి:**

వ్యవసాయ కళాశాల డైమండ్ జూబ్లీ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక రైతు సంఘం నాయకులు బండి భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఈ ప్రాంత రైతులగా రుణపడి ఉంటామని, రైతును ఆర్థికంగా నిలబెట్టేందుకు ఆయన చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతు సంఘం నాయకులు రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలలో నూతన న్యూ కామన్ డైట్ మెనూ ప్రారంభం





### మెనూ పై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన

### ముఖ్య అతిథులుగా సీఐ, డిప్యూటీ తాసిల్దార్, ఎస్సై, మాజీ సర్పంచ్,

**టేకులపల్లి, డిసెంబర్ 14, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన న్యూ కామన్ డైట్ మెనూ ను శనివారం కోయగూడెం ఆశ్రమ పాఠశాల, ఎంజెజిబిటిఆర్ఈఐఆర్ఎస్ పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్, డిప్యూటీ ఎమ్మార్వో పి. ముత్తయ్య, ఎస్ఐ పోగుల సురేష్, కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా సురేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన న్యూ కామన్ డైట్ మెనూ పై విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని ఉద్దేశంతో శనివారం ఈ ఆశ్రమ పాఠశాలలో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి నూతన కామన్ డైట్ మెనూ గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అని అన్నారు. అలాగే విద్యార్థుల ప్రగతి, ఉన్నత చదువులు చదివి, ఉన్నత శిఖరాలను అవరోదించాలని విద్యార్థులకు సూచించారు. గిరిజన ప్రాంతం గిరిజన బిడ్డలైన విద్యార్థులందరికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎంతో సాయం అందుతున్నందున, విద్యార్థులందరూ చెడు వ్యసనాలకు, మాదకద్రవ్యాలకు, గంజాయి, ముఖ్యంగా సిగరేట్లకు అలవాటు కావద్దని వారు తెలిపారు. ప్రస్తుతం మీరు విద్యను ఎంతో చక్కగా అభ్యసించి, పోలీస్ డిపార్ట్మెంట్, ఆర్మీ, వైద్య, విద్యారంగం లోనే కాకుండా వివిధ రంగాలలో రాణించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీందర్, ప్రధానోపాధ్యాయులు బి. అమర్ సింగ్, ఉపాధ్యాయులు బాలరాజు, హేము, మోతీలాల్, సైదులు, లక్ష్మీనారాయణ, కిషోర్ సింగ్, రవికుమార్, బద్రు, మంగమ్మ, జానకి, సామ్య, వార్డెన్ నాగేశ్వరరావు, ఎంజెజిబిటిఆర్ఈఐఆర్ఎస్ సిబ్బంది, సునీత, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యను దర్శించిన సద్గురు మధుసూదన్ సాయి

### -భద్రాద్రి రామయ్యకు రాజదండం వితరణ



**భద్రాచలం, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారిని కర్నాటక ముద్దేనహల్లి శ్రీమధుసూదన్ సాయి గ్లోబల్ హ్యూమటేరియన్ మిషన్ ఫౌండర్ సద్గురు మధుసూదన్ సాయి శనివారం దర్శించుకున్నారు. తొలుత ఆలయ అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి పూజలు నిర్వహించగా తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలు శ్రీలక్ష్మీతాయారు అమ్మవారు, అభయాంజనేయస్వామి ఆలయాల్లో పూజలు చేశారు. భద్రాద్రి రామయ్యకు రూ.10.79 లక్షలతో 114.65 గ్రాముల బంగారంతో తయారుచేయించిన రాజదండం స్వామివారికి బహుకరించేందుకు ఆలయ ఈవో రమాదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య సేవలో ఎస్పీ దంపతులు



**భద్రాచలం, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారిని శనివారం జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజ్ దంపతులు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. తొలుత ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించి స్వామివారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు శేషశస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలను దర్శించుకోగా ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఆలయ సూపరింటెండెంట్ సాయిబాబా, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు



**భద్రాచలం, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఇదిలా ఉండగా ఆదివారం కృతికదీపోత్సవం సందర్భంగా నిత్యకల్యాణం ఉండదని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు.

# దంత వైద్యశాల ప్రారంభం

**ఇల్లందు, డిసెంబర్ 14, ప్రజాజ్యోతి:**

పట్టణంలోని 18వ వార్డు గాంధీ చౌక్ లో ప్రముఖ దంత వైద్యురాలు డా. సాయి చరిష్మా ఏర్పాటు చేసిన శ్రీ సాయి కార్తికేయ మల్టీ స్పెషాలిటీ డెంటల్ అండ్ పాలీ క్లినిక్ ను శనివారం ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభానులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తి ఏజెన్సీ ప్రాంతానికి కేంద్రమైన ఇల్లందులో అత్యాధునిక పరికరాలతో దంత వైద్యశాల ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, 18వ వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి, ఆర్యవైశ్య సంఘ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, పసుమర్తి లక్ష్మణ్ రావు, ఆర్యవైశ్య కులస్థులు పల్లెర్ల చంద్ర శేఖర్, తెలుకుంట్ల రజినీకాంత్, పాబోలు మణి కిరణ్, మెడికల్ షాప్ నిర్వాహకులు యండి. జహీర్, రాంమోహన్, మానస ల్యాబ్ నాగేశ్వరరావు, డా. శ్రీనివాస్, దంతాల ఆనంద్, రామారావు, కాంగ్రెస్ నాయకులు వడియాల చిట్టిబాబు, పింగళి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# గురుకులాలు,మైనారిటీ హాస్టళ్లల్లో మౌలిక వసతులు- కొత్వాల



**పాల్వంచ, డిసెంబర్14,(ప్రజా జ్యోతి):** గురుకులాలు, మైనారిటీ హాస్టళ్లలోని విద్యార్థులకు మౌలిక వసతులు పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,శనివారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి సోనియానగర్ లోని టీఎంఆర్ఎస్ & జెసి కళాశాలలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కామన్ డైట్ మెనూను కొత్వాల ప్రారంభించారు,ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల ఆహార సదుపాయాలను దృష్టిలో పెట్టుకొని హాస్టళ్లలో మౌలిక వసతుల కోసం 668 కోట్లు కేటాయించిందని అన్నారు, దీనివలన రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 8 లక్షల మంది విద్యార్థులకు 40 శాతం కామన్ డైట్ మెనూ చార్జీలు పెంచిందన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీవర్గాల సంక్షేమం కోసం కట్టిబడిందన్నారు,తల్లితండ్రులు తమ పిల్లలను చదివించి, ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని కొత్వాల అన్నారు,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.రాంబాబు,సిపిఐ జిల్లా కార్యదర్శి స్కె సాబీర్ పాషా, నాయకులు తాటి వెంకటేశ్వర్లు,మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న,కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు,మాలోత్ కోటి,జమాత్ ఇస్లాం హింద్ సెక్రటరీ జమీర్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల సౌకర్యార్థం ఫ్రీజర్ బాక్స్ వితరణ



**పాల్వంచ,డిసెంబర్14(ప్రజా జ్యోతి):** పాల్వంచ మండల పట్టణ పరిధిలోని క్రైస్తవుల సౌకర్యార్థం కాంట్రాక్ట్స్ కాలనీకి చెందిన ఎల్.జి.యం చర్చ్ పాస్టర్ సాధు టైటస్ లివింగ్ వాటర్ ఫ్రీజర్ బాక్స్ ను వితరణ చేశారు, శనివారం వికలాంగుల కాలనీలో యు సి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ ఆరాధన సందర్భంగా టైటస్ తన తల్లిదండ్రులు ఎల్జీఎం చర్చ్ ఫౌండర్ లిటిల్ దేవ సహాయం– కేథరిన్ ల జ్ఞాపకార్థం రూ. 65 వేల విలువచేసే ఫ్రీజర్ ను అతని సోదరుడు ఫిన్ని చేతుల మీదుగా అందించారు,ఈ సందర్భంగా ఫిన్ని మాట్లాడుతూ క్రైస్తవ కుటుంబాల్లో ఎవరైనా అనుకోకుండా మృతి చెందితే అంత్యక్రియలు జరుపుకునే వరకు ఈ ఫ్రీజర్ బాక్స్ ను ఉచితంగా వినియోగించుకోవాలని కోరారు, కార్యక్రమంలో యు సీఫ్ వ్యవస్థాపకులు దేవదాస్,డైరెక్టర్ జాన్ విల్సన్, అధ్యక్ష కార్యదర్శులు ఏసుదాస్, రవి, యోబు , ఆంద్రేయ ఎల్ జి ఏం చర్చి సభ్యులు ఆర్.సంజీవ్ కుమార్,ప్రసాద్ తిమోతి,అబ్రహం,రాంబాబు పాల్గొన్నారు.

## నిరుపేదలకు డబుల్ ఇళ్లు పంపిణీ



**భద్రాచలం, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి ):** భద్రాచలం పట్టణంలోని నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 118 మంది అర్హులైన లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం ఇళ్ల తాళాలను అప్పగించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేద లబ్దిదారులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సద్వినియోగం చేసుకోవాలని, ఎవరికి వీటిని అమ్మకాలు, కొనుగోలు చేయవద్దని ఆలా చేసిన యెడల చట్టప్రకారం ఇళ్లను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని లబ్దిదారులకు సూచించారు. ఇదిలా ఉండగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో కొందరు లబ్దిదారులు ముందుగానే వారికి వచ్చిన విధంగా పేర్లు రాసుకుని వచ్చారని తమకు మనుబోతుల చెరువు వద్ద కేటాయించారని, అవి మాకొద్దని అధికారులతో వాగ్వాదానికి దిగడంతో అధికారులు తాము చేసేది ఏమీలేదని, ఉన్న ఆదేశాలతోనే వీటిని కేటాయించి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో శ్రీనివాసరావు ,ఆర్ ఐ నర్సింహారావు, బిక్కుబాల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ దయ వుంటే అంతా మంచే జరుగుతుంది



**పాల్వంచ(రూరల్),డిసెంబర్ 14(ప్రజా జ్యోతి):** అమ్మలుకన్న అమ్మ దయ వుంటే అంతా మంచే జరుగుతుందని,శనివారం పట్టణంలో భవాని దీక్షాపరులు పలు కార్యక్రమాలు నిర్వహించారు,స్థానిక బాపూజీనగర్ లోని ఆంజనేయస్వామి దేవాలయంలో అమ్మవారికి పూజారి దినకరశాస్త్రి ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు,భవాని దీక్షాపరులకు, భక్తులకు అన్నదానం చేశారు,పట్టణంలో భవానీలు నగర సంకీర్తన నిర్వహించారు,ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ జగన్మాత అమ్మవారి కరుణాకటాక్షాలతో లోకం సుభిక్షంగా ఉంటుందన్నారు,ఈ కార్యక్రమంలో భవాని దీక్షాపరులు గొర్లె నరేష్,లక్ష్మీనారాయణ, కె.గోవింద్, బి.శ్రీను,తదితరులు పాల్గొన్నారు,అయ్యప్ప దీక్షాపరుల ఇరుముడి పూజల్లో పాల్గొన్న కొత్వాల పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో మాల వేసుకొని,41 రోజుల దీక్ష అనంతరం జరిగిన ఇరుముడి కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొని,పూజలు చేశారు,ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న,కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, భూక్యా కిషన్, భూక్యా శంకర్, భూక్యా గిరిప్రసాద్, వెంకన్న పాల్గొన్నారు.

## పెటిక సంఘం(పురగిరి క్షత్రియ) ఆత్మీయ సమ్మేళనం



**పాల్వంచ(రూరల్), డిసెంబర్14 (ప్రజా జ్యోతి):** కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి పెటిక సంఘం (పురగిరి క్షత్రియ) ఆత్మీయ సమ్మేళనం, వనభోజన మహోత్సవ కార్యక్రమం ది.15-12-2024 న కొత్తగూడెం పోచమ్మ తల్లీ గూడి ఎదురుగా ఉన్న మామిడి తోటలో జరిగే కార్యక్రమానికి కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో ఉన్న పెటిక కూల కుటుంబ సభ్యులు బంధువులు,నాయకులు అంద రూ కూడా భారీ సంఖ్యలో హాజరు అయ్యి,ఈ కార్యక్రమాన్ని విజవంతం చేసి మన ఐక్యతను చాటి చెప్పాలని 'పెటిక సంఘం(పురగిరి క్షత్రియ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు,బుడగం రవి పిలిపు నిచ్చారు.